ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.03.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. గుజరాత్, పంజాబ్, ఒడిషా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలువురు నాన్ క్యాడర్ జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ సూపరింటెండెంట్లను బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది.
2. సుప్రీంకోర్టులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డిపై చంద్రచూడ్ ఈరోజు ప్రారంభించారు.
3. కేంద్ర పాలిత ప్రాంతమైన లడ్డాక్ లో వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంది.
4. వాహన పరిశ్రమ ఎలక్ట్రానిక్ కార్ల ఉత్పత్తిని శీఘ్రతరం చేసేందుకు అమెరికా పలు కఠినతరమైన నియంత్రణ చర్యలు చేపడుతోందని అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు.

-----------------------

## EC- DM & SP TRANSFER

గుజరాత్, పంజాబ్, ఒడిషా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని పలువురు నాన్ క్యాడర్ జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ సూపరింటెండెంట్లను బదిలీ చేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్,కమీషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్ భీర్ సింగ్ సంధులతో సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా పంజాబ్ లోని భటిండ SSP, అస్సాంలోని సోనిత్ పూర్ ఎస్పీని రాజకీయ పార్టీలతో సంబంధాల దృష్ట్యా ఎన్నికల సంఘం బదిలీ చేసింది.

**NSD**

--------------------------------

## TELANGANA-CENTRAL FORCES

లోక్ సభ ఎన్నికల దృష్ట్యా 40 కంపెనీల కేంద్ర పోలీస్ దళాలు తెలంగాణలోని పలు జిల్లాలకు చేరుకున్నాయి. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకునే వాతావరణం ఉందని సంకేతాలిస్తూ పోలీస్ దళాలు వివిధ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలీస్ దళాల ఫ్లాగ్ మార్చ్ లు జరుపుతున్నట్లు ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తెలిపారు. శాంతి భద్రతల సమస్య ఉత్పన్నం కాకుండా పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు. ముందస్తు ప్రణాళికతో కీలకమైన పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లైసెన్స్ పొందిన ఆయుదాలను పోలీస్ స్టేషన్ లో డిపాజిట్ చేయాలని ఆదేశాలిచ్చారు. ఖమ్మం నగరంతో పాటు వైరా, సత్తుపల్లి, మధిర, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ జరిగింది. నల్లగొండ జిల్లాలో కూడా పలు చోట్ల ఫ్లాగ్ మార్చ్ లు జరిగాయి. జిల్లా పోలీసులు కేంద్ర సాయుధ పోలీసులు ఈ మార్చ్ లో పాల్గొన్నారని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ చందన దీప్తి తెలిపారు.

**NSD**

----------------------------------

## TELANGANA-CHANGING SCENARIO

తెలంగాణలో లోక్ సభ ఎన్నికల దృష్ట్యా వివిధ రాజకీయ పక్షాలకు చెందిన ప్రముఖ నాయకులు పార్టీలు మారుతుండడంతో రాష్ట్ర రాజకీయ వాతావరణం ఎప్పటికప్పుడు మారుతున్నది. భారత రాష్ట్ర సమితికి చెందిన పలువురు ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు పార్టీని వీడడం ఆ పార్టీకి ఒక సవాలుగా మారింది. మరోవైపు ఇతర పార్టీలలో టికెట్లు ఖాయం కావడంతో నాయకులు పార్టీలు మారుతున్నారు. రాష్ట్రంలో మొత్తం 17 స్థానాలు ఉండగా బీజేపీ 15 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి ముందంజలో ఉంది. వీటిలో 9 స్థానాలు బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికే ఖాయం అయ్యాయి. ఆదిలాబాద్ బీఆర్ఎస్ మాజీ ఎంపీ నగేష్, జహీరాబాద్ ప్రస్తుత ఎంపీ బీబీ పాటిల్, నాగర్ కర్నూల్ ప్రస్తుత ఎంపీ రాములు కుమారుడు

పి. భరత్, టీఆర్ఎస్ మాజీ ఎంపీ సీతారాం నాయక్, టీఆర్ఎస్ మాజీ శాసన సభ్యుడు సైదిరెడ్డి, టీఆర్ఎస్ మాజీ శాసనసభ్యుడు జి. శ్రీనివాస్ లకు బీజేపీ టికెట్లు దక్కాయి. వీరంతా నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ లోను, బీఆర్ఎస్ లోను ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ఖరారు చేసింది. అయితే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ వి. వెంకటేష్ నేతకానితలో పాటు శాసన సభ్యుడు దానం నాగేందర్ ఇటీవలే కాంగ్రెస్ లో చేరి లోక్ సభ టికెట్ల కోసం ఆశ పెట్టుకున్నారు.

**NSD**

------------------------------------

## SC - ACCESSIBILITY HELP DESK

సుప్రీంకోర్టులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ ప్రారంభించారు. జస్టిస్ రవీంద్ర భట్ నేతృత్వంలోని కమిటీ అందజేసిన నివేదికను అనుసరించి ఈ విభాగాన్ని ప్రారంభించినట్లు చంద్రచూడ్ ఈ సందర్భంగా తెలిపారు. వయోధికులు, గర్భిణీ స్త్రీలు వంటి ప్రత్యేక అవసరాలున్న ప్రజలందరికి సుప్రీంకోర్టులో కావల్సిన సహకారం కోసం ఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని కమిటీ సూచనలు చేసినట్లు ఆయన వివరించారు.

**NSD**

----------------------------------

## US-E VEHICLES

అమెరికా వాహన పరిశ్రమ ఎలక్ట్రానిక్ కార్ల ఉత్పత్తిని శీఘ్రతరం చేసేందుకు పలు కఠినతరమైన నియంత్రణ చర్యలు చేపడుతుందని అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు. కార్లు, ట్రక్కుల నుంచి వెలువడే కాలుష్యాన్ని అరికట్టేందుకు కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తున్నట్లు నిన్న ఒక ప్రకటనలో తెలిపారు. కాలుష్య రహిత కార్లు, ట్రక్కుల ఉత్పత్తి విషయంలో అమెరికా ప్రపంచానికి నేతృత్వం వహిస్తుందని బైడెన్ చెప్పారు. వచ్చే 30 ఏళ్లలో 7 బిలియన్ టన్నుల కర్బన ఉద్గారాల నిరోధానికి కొత్త నియంత్రణ విధానం రూపొందిస్తున్నట్లు అక్కడి పర్యావరణ పరిరక్షణ సంస్థ ఈపీఏ తెలిపింది.

**NSD**

-----------------------------

**LADAKH-CARBON NEUTRAL UT**

కేంద్ర పాలిత ప్రాంతమైన లద్దాక్ లో వాతావరణ కాలుష్యాన్ని అరికట్టేందుకు పలు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా రవాణా రంగంలో రహదారులను కర్బన ఉద్గారాల రహితంగా చేసేందుకు కృషి చేస్తున్నారు. జాతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంతో కలిసి లద్దాక్ ప్రభుత్వం దేశంలో తొలిసారిగా ప్రజారవాణాలో హైడ్రోజన్ సెల్ ఇంధనంతో నడిచే బస్సులను ప్రవేశపెట్టనున్నారు. రవాణా శాఖ కమీషనర్ అమిత్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్ టీపీసీతో త్వరలోనే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుందని ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విషయంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.

**NSD**

---------------------------------

**GLOBAL E-WASTE**

ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ పరికరాల వ్యర్థాలు పెరిగిపోయి రీసైక్లింగ్ అత్యంత క్షీణ దశలో ఉందని పరిస్థితి మరింత దిగజారవచ్చని ఐక్య రాజ్య సమితిలోని పలు సంస్థలు హెచ్చరించాయి. కాలం చెల్లిన మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ బొమ్మలు, టీవీలు, మైక్రో వేవ్ ఓవెన్స్, ఈ సిగరెట్లు, ల్యాప్ టాప్ కంప్యూటర్లు, సోలార్ ప్యానల్లు వంటివాటిని ఐక్యరాజ్య సమితి సంస్థలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలుగా నిర్వచించాయి. ఎలక్ట్రానిక్ వాహనాలను సంస్థలు ఇతర విభాగంలో చేర్చాయి. 2022వ సంవత్సరంలో 62 మిలియన్ టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలు నమోదైనట్లు ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ టెలీ కమ్యూనికేషన్స్ యూనియన్, పరిశోధన సంస్థ నివేదికలో పేర్కొన్నారు.

**NSD**

---------------------------

**IMD-WEATHER**

ఈశాన్య భారతం సబ్ హిమాలయన్ వెస్ట్ బెంగాల్, సిక్కింలలో ఎల్లుండి వరకు వడగళ్లతో కూడిన భారీ వర్షం పడే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. గ్యాంజెటిక్ వెస్ట్ బెంగాల్, బీహార్, జార్ఖండ్ లలోని పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులు పెను గాలులతో కూడిన ఒక మాదిరి వర్షం పడవచ్చని పేర్కొంది. కాగా దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఉదయం చలి గాలులు వీచాయి.

**NSD**

---------------------------

## SUDAN-HUNGER

సుడాన్ లో సంవత్సర కాలంగా అక్కడి సైన్యానికి అనుబంధ దళాలకు మధ్య సంఘర్షణ కొనసాగుతుండడం వల్ల ప్రపంచంలోనే ఎక్కడా లేనంత ఆకలి ఆ దేశంలో నెలకొన్నది. తిండి లేక ఇప్పటికే పలువురు చిన్నారులు చనిపోయారని ఐక్య రాజ్య సమితి మానవతా కార్యాలయం తెలిపింది. మానవత కార్యకలాపాల విభాగం డైరెక్టర్ ఇడెం ఓసోర్న్ ఈ అంశాన్ని నిన్న ఐక్య రాజ్య సమితి భద్రతా మండలికి తెలిపారు. ఇప్పడికే సుడాన్ లోని 18 మిలియన్ల ప్రజలు తగిన తిండి లేక అల్లాడుతున్నారని తెలిపారు.

**NSD**

---------------------------

## TELANGANA-CROP DAMAGE

అకాల వర్షాలు వడగళ్ళ వల్ల పంట నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు భరోసా ఇచ్చారు. దాదాపు 10 జిల్లాల్లో పంట నష్టం జరిగిందని ఖమ్మం జిల్లాలో తీవ్ర నష్టం జరిగిందని ఆయన తెలిపారు. పంటలకు జరిగిన నష్టంపై అంచనాలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. బీఆర్ఎస్ విమర్శల్ని ఖండిస్తూ రైతులకు సహాయం అందించే విషయంలో ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందని స్పష్టం చేశారు. కాగా పంట నష్టం వివరాలను అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారని, నివేదిక అందిన తర్వాత ప్రభుత్వం రైతులకు

తప్పనిసరిగా సహాయం చేస్తుందని తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడు జి. చిన్నారెడ్డి తెలిపారు.

**NSD**

---------------------------

**REV IOC-RUSSIA**

పారిస్ క్రీడోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో వివధ దేశాలు జరిపే కవాతులో రష్యా, బెలారస్ క్రీడాకారులను అనుమతించబోమని అంతర్జాతీయ ఒలంపిక్ సంఘం ఐవోసీ తెలిపింది. వ్యక్తిగత హోదాలో క్రీడోత్సవాలకు వచ్చే అథ్లెట్లకు ప్రారంభ కార్యక్రమంలో తటస్థ పతాకంతో పాల్గొనడానికి అనుమతి అండదని ఐవోసీ డైరెక్టర్ జెమ్స్ మెక్ లియార్డ్ చెప్పారు.

**NSD**

-------------------------------

**PKG/SK** **FSP-I**

**21.03.2024**

**LADAKH-CARBON NEUTRAL UT**

In Ladakh, several initiatives are being taken to make carbon neutral Union Territory in the country.

As part of the initiatives, the transport sector has started to promote zero emissions vehicles on the roads. To start first kind of such initiatives in the entire country, the department in collaboration with National Thermal Power Corporation is also planning to introduce hydrogen cell fuel buses to the public. According to Transport Commissioner Amit Sharma, a signing of Memorandum of understanding between National Thermal Power Corporation and Transport Department will be held in short span of time.

To motivate stakeholders in adoption of Electric Vehicles ever since successful trial completion of Electric three and four wheelers vehicles in the union territory, brainstorm session and awareness on the subject are being held by the Transport Department.

The successful trial for three and four wheelers of electric conducted in the month of August and September last year has prompted the administration to further promote electric vehicles for freight as well. The Transport department has conducted a half day workshop for

stakeholders in Leh for deliberations and brainstorm in this regard on March 19.

During the workshop, International Institute for Energy Conservation made details presentation about the course of trial, merits and need of zero vehicles emissions in the Union Territory to the higher authority of transport department and stakeholders. Also, it is planning to organise two wheelers and three wheelers of electric vehicles rally and Invester Meet in Ladakh during the coming summer season.

**<><>Yangchan Dolma/Leh/Mail/0712**

**PKG/SK** **FSP-I**

**21.03.2024**

**TELANGANA-CENTRAL FORCES**

In Telangana, about 40 companies of Central Police Forces have reached various districts of the state in view of the Lok Sabha Elections. The election authorities have informed that the police personnel have been conducting flag marches at different places ensuring the people that they can exercise their right to vote in a free environment. Flag march has been held by the central forces and state police in the Khammam and Nalgonda regions yesterday.

Khammam Commissioner of Police Sunil Dutt said the flag marches are being conducted to ensure that people could exercise their franchise in a free environment. He said arrangements are being made to conduct the parliamentary elections in a transparent manner without any law and order issue and measures have been taken for tight security in critical polling stations with advance planning. He further said measures have been initiated for depositing licensed weapons with the police. Flag marches were conducted in Khammam city, Wyra, Sathupalli, Madhira and Khammam Rural.

In Nalgonda district, several blocks have been covered under flag marches. District Superintendent of Police, Chandana Deepti informed that the district police and central armed police have jointly held the flag march to ensure a peaceful and secure environment for the upcoming parliamentary elections.

**<><>M S Lakshmi/Hyderabad/inputs from Khammam and Nalgonda/Mail/0615**

**PKG/SK** **FSP-I**

**21.03.2024**

**TELANGANA-CROP DAMAGE**

Telangana Agriculture Minister T Nageswar Rao has assured help to the farmers who were affected due to untimely rain and hailstorm in the state. He said the state government will help the farmers, whose crops were damaged due to unseasonal rains. About 10 districts suffered losses while Kamareddy district bore the brunt of the unseasonal rains and hailstorm recently. The minister said Chief Minister A. Revanth Reddy has directed the officials to assess the damages caused to the crops due to hailstorm in some parts of the state. Dismissing the criticism by the opposition party, Bharat Rashtra Samithi, the minister said the government is sincere in lending a helping hand for farmers.

Meanwhile, the Telangana Planning Commission Vice Chairman G. Chinna Reddy also said the government has decided to help the farmers who suffered losses and the Chief Minister has asked the officials to submit enumeration reports in this regard.

**<><>M S Lakshmi/Hyderabad/Mail/0620**

**PKG SSP-II**

**20-03-2024**

**REV IOC-RUSSIA**

The International Olympic Committee (IOC) has announced that the Russian and Belarusian athletes will not be allowed to participate in the parade of nations at the opening ceremony of the Paris Games.

The IOC director James McLeod said , the athletes who will be competing in the Games under a neutral flag will not participate in the parade and teams during the opening ceremony since they are individual athletes.

He said, a decision on whether they would participate in the closing ceremony had not yet been made.

Meanwhile, Kremlin spokesman Dmitry Peskov said that the move amounted to the destruction of the Olympic idea.

Russian and Belarusian athletes who qualify for the Games will do so without their flags and anthems. Following Russia's conflict with Ukraine**,** athletes from Russian and Belarusian were banned from many international

sporting events.

**<> CB/0634HRS**

**PKG FSP-II 21.03.2024**

**SUDAN-HUNGER**

The nearly year-long conflict between Sudan’s military and paramilitary forces has put the country on course to become the ’worlds worst hunger crisis  with malnutrition soaring and already claiming children’s lives, the U.N. humanitarian office has warned. Edem Wosornu, the director of humanitarian operations, told the UN Security Council yesterday that already one-third of Sudan’s population - 18 million people - face acute food insecurity. She said a recent assessment revealed that one child is dying every two hours in Zamzam camp in El Fasher, North Darfur. Wosornu said that their humanitarian partners estimate that in the coming weeks and months, somewhere in the region of around 222,000 children could die from malnutrition.

With the global spotlight now on the Israeli-Hamas war in Gaza and war in Ukraine, she lamented that a humanitarian travesty is playing out in Sudan under a veil of international inattention and inaction.

Sudan plunged into chaos last April, when long-simmering tensions between its military led by General Abdel Fattah Burhan and the paramilitary Reapid Support Forces commanded by Mohammed Hamdan Dagalo broke out into street battles in the capital, Khartoum.<><>MK/NET/0743HRS

**PKG FSP-II 21.03.2024**

**GLOBAL E-WASTE**

UN agencies have warned that waste from electronics is piling up worldwide while recycling rates remain low and are likely to fall even further. The agencies were referring to “e-waste,” which is defined as discarded devices with a plug or battery, including mobile phones, electronic toys, TVs, microwave ovens, e-cigarettes, laptop computers and solar panels. It does not include waste from electronic vehicles, which fall

into a separate category.

UN’s International Telecommunications Union and research arm UNITAR in a report yesterday said that some 62 million tons of “e-waste” was generated in 2022, enough to fill tractor-trailers that could be lined up bumper to bumper around the globe. It’s on track to reach 82 million tons by 2030.

Metals - including copper, gold and iron - made up half of the 62 million tons, worth a total of some 91 billion dollars, the report said. Plastics accounted for 17 million tons and the remaining 14 million tons include substances like composite materials and glass.

The UN says 22 percent of the e-waste mass was properly collected and recycled in 2022. It is expected to fall to 20 percent by the end of the decade because of “staggering growth” of such waste due to higher consumption, limited repair options, shorter product life cycles, growing “electronification” of society, and inadequate e-waste management infrastructure, the agencies said.

About half of all e-waste is generated in Asia, where few countries have laws on e-waste or collection targets, according to the report. Recycling and collection rates top 40 percent in Europe, where per-capita waste generation is highest: nearly 18 kilograms. <><>MK/NET/0803HRS

**PKG FSP-II 21.03.2024**

**US-E VEHICLES**

US President Joe Biden has announced the strictest regulation on vehicle exhaust emissions ever introduced in the US in a bid to accelerate the auto-industry's shift to electric cars. In a statement yesterday, he said that US is setting new pollution standards for cars and trucks. Biden said, US workers will lead the world on autos making clean cars and trucks. According to the Environmental Protection Agency (EPA), the new regulation will prevent 7 billion tonnes of carbon dioxide emissions over the next 30 years. Electric Vehicles made up just 7.6 percent of new car sales last year. But by 2032, the standards will mean EVs make up 35 percent to 56 percent of sales, as per EPA.

Environmental groups broadly welcomed the measure, though some activists expressed disappointment that it was not stronger.

US is taking a more moderate approach than the European Union and UK,

which will ban all sales of petrol-powered cars from 2035.

UK Prime Minister Rishi Sunak announced last year he was delaying the British ban by five years from its original deadline of 2030.

<><><>MK/NET/0840HRS

**PKG FSP-I**
**21.03.2024**

**IMD-WEATHER**

India Meteorological Department, IMD has forecast enhanced rainfall with thunderstorm activity over Northeast India, Sub Himalayan West Bengal, and Sikkim till the 23rd of this month. It has also predicted scattered to moderate rainfall with isolated thunderstorms, lightning, and gusty winds very likely over Gangetic West Bengal, Bihar, and Jharkhand till today. The Met Department said there will be a gradual reduction in rainfall activity later.

Meanwhile, the National Capital woke up with a light cold breeze this morning. According to the Regional Meteorological Centre, today the sky will be partly cloudy in Delhi. Today's maximum temperature is likely to be around 32 degree Celsius while the minimum temperature is likely to be around 15 degree Celsius.

**<><>AMBUJ/0646**

**PKG FSP-II 21.03.2024**

**US FED RATE**

US Federal Reserve has kept the benchmark interest rates unchanged in a range of 5.25 percent to 5.50 percent for the fifth straight time. Federal Reserve Chairman Jerome Powell announced the interest rate decision today after a two-day Federal Open Market Committee (FOMC) meeting. However, the FOMC said that it expects three rate cuts in 2024 despite sticky inflation.

FOMC members also left the median projection for interest rates at end-2024 at the midpoint between 4.50 and 4.75. This means they still expect 0.75 percentage points of cuts before the end of the year, which

would likely translate into three 0.25 percentage point cuts.

Alongside its rate decision, Fed policymakers also updated their economic forecasts, sharply upgrading the US growth outlook for this year to 2.1 percent, from 1.4 percent in December. Fed policymakers left the headline inflation forecast unchanged, but slightly raised the outlook for annual so-called "core" inflation -- which excludes energy and food prices -- to 2.6 per cent.

**Ashok Shukla/1115**

**PKG FSP-1**

**21.03.2024**

**SC - ACCESSIBILITY HELP DESK**

Chief Justice D Y Chandrachud today inaugurated Accessibility Help Desk in Supreme Court premises in Delhi. Talking to reporters, Chief Justice Chandrachud said, the opening of help desk is in continuation of its mission which began with the submission of the report by the committee chaired by Justice Ravindra Bhatt. He said, the Committee made various suggestions for making the Supreme Court accessible for people with special needs, not just the differently abled but senior citizens, pregnant women and all those people who require special assistance.

(**Byte - D Y Chandrachud)**

**<><>DIPENDRA/1119**

**PKG : SAPNA FSP-I 21.03.2024**
**TELANGANA-CHANGING SCENARIO**

In Telangana, the political landscape is fast changing with key members of various political parties changing their party affiliations ahead of Lok Sabha Elections. Several sitting MPs of Bharat Rashtra Samithi left the party posing challenges to it. On the other hand, the leaders who changed parties are able to secure tickets in the other parties. Our Correspondent files this report:

**V/C-LAKSHMI**

***The BJP is ahead of other parties in election preparedness in Telangana following declaration of candidates for 15 out of 17 Lok Sabha Constituencies. However, 9 out of them cleared by the BJP, hailed from the BRS ranks, who switched loyalties during a few days. Among them, G Nagesh is a former BRS MP from Adilabad while BB Patil, the sitting MP from Zaheerabad and P Bharat, son of Nagarkurnool TRS MP, P Ramulu. Ajmeera Seetharam Naik is a former TRS MP, and Saidi Reddy, a former TRS MLA. G Srinivas, who was given the ticket from Peddapalli, was associated with both the Congress and the BRS till a few days ago. The Congress party declared only a few names while choosing candidates with solid credentials. Though the party is yet to announce candidates for majority seats, several former members of the BRS party have been shortlisted. Sitting MP from Chevella, Ranjit Reddy and from Peddapalli, B Venkatesh Nethakani, former MLA Danam Nagendra who joined the Congress very recently are aspiring to contest for the Lok Sabha. Sitting MP from Warangal P Dayakar and few other key leaders of BRS are aspiring for the Congress tickets. Despite the BRS facing challenges after many senior leaders left the party, BSP state President RS Praveen Kumar joined BRS a few days ago. Aiming to prevent further defections, the BRS has announced names for 4 Lok Sabha seats. Party chief K Chandrasekhar Rao and working president K Tarakarama Rao are making all out efforts to instil confidence in party members and are holding meetings at the parliamentary constituency level. It may be recalled that the BRS had won 9 out of 17 Lok Sabha seats during 2019 General Elections while BJP won 4, Congress 3 and MIM One. M.S LAKSHMY/AKASHVANI NEWS, HYDERABAD.***

**MS LAKSHMI/HYDERABAD/MAIL/1114 HRS**

**PKG FSP-1**

**21.03.2024**

**EC- DM & SP TRANSFER**

Election Commission has issued transfer orders for non-cadre officers who are posted as District Magistrate and Superintendent of Police in four states namely Gujarat, Punjab, Odisha and West Bengal. The decision was taken after the commission convened a meeting chaired by Chief ELection Commissioner Rajiv Kumar along with Election Commissioners Gyanesh Kumar and Sukhbir Singh Sandhu.

Additionally, the Commission has also directed for transfer of SSP

Bathinda in Punjab and SP Sonitpur in Assam in view of their kinship or familial association with the elected political representatives. The officials in these two districts have been transferred as pre-emptive measures to dispel any apprehensions of administration being biased or perceived to be compromised. The Commission has directive, the respective state governments to promptly transfer non-encadred officers from their current roles as DM and SP with immediate effect.

<><>DIPENDRA/1132